# గడువులోపే.. పరిశ్రమల అనుమతులు

**: సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు వెంటనే అనుమతులు**

**: విశ్వకర్మ - పీఎంఈజిపి లబ్ధిదారులకు త్వరిత రుణాలు**

**కర్నూలు, నవంబర్ 20, ప్రభాతవార్త :**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం సృష్టించేందుకు సంబంధిత శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆమె పేర్కొన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోపే అనుమతులు ఇవ్వాలని, పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని ఎల్డీఎంకు సూచనలు జారీ చేశారు. అలాగే పీఎంఈజిపి కింద మరింత మంది లబ్ధిదారులు



ప్రయోజనం పొందేలా దరఖాస్తులను బ్యాంకులకు పంపించి రుణాలు మంజూరు చేయాలని పరిశ్రమల శాఖ అధికారులకు, ఎల్డీఎంకు ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పురోగతి గురించి క్రమం తప్పకుండా నివేదిక ఇవ్వాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు కలెక్టర్ సూచించారు. తాజాగా నిర్వహించిన పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంవోయూల పురోగతిని ఆమె సమీక్షించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద మొత్తం మూడు క్లెయిమ్‌లకు రూ. 9,72,841 ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో పెట్టుబడి రాయితీ కింద రూ. 5,29,398, పవర్ కాస్ట్ రీయింబర్స్‌మెంట్ కింద రూ. 66,257, సేల్స్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్ కింద రూ. 3,77,186 ఆమోదించామని వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, డిడి జవహర్ బాబు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


కర్నూలు | నంద్యాల

వార్త

21 నవంబర్ 2025 శుక్రవారం పేజీలు 4


# పోలీసు స్టేషన్‌ను.. తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**కర్నూలు నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** మాధవరం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీఎమ్. ఎన్. భార్గవి, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సిఐ రామాంజులు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ఉన్నారు.



# మిట్టకందాలలో..అంగన్వాడి చిన్నారులకు అస్వస్థత..!

**- ఆర్డీఓ, పీడీ, వివిధ శాఖల అధికారులు చిన్నారుల ఆరోగ్యంపై పరిశీలన**





2లో

**ఆత్మకూరు / పాములపాడు, నవంబరు 20, ప్రభాతవార్త:**

నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్టకందాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-3లో బుధవారం 8 మంది చిన్నారులు రోజువారిగా స్కూల్‌కు వెళ్లి అంగన్వడీ కేంద్రంలో పాలు, గుడ్డు, మధ్యాహ్న భోజనం తిన్నారు. సాయంత్రం ఇంటికి వెళ్లారు. రాత్రి 7 గంటల నుండి 8 గంటల ప్రాంతంలో చిన్నారులకు, వాంతులు, వీరేచనాలు కావడంతో పాముల పాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. నలుగురు చిన్నారులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో, ముగ్గురు చిన్నారులు ఆత్మకూరు ప్రైవేట్ వైద్యశాలలో, మరోకరు నందికోట్కూరు వైద్యశాలలో చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆత్మ కూరు ఆర్డీఓ నాగజ్యోతి, నందికోట్కూరు సిడిపివో మంగవల్లి బుధవారం రాత్రి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చిన్నారుల ఆరోగ్యపరిస్థితి సమీక్షించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని ఎలాంటి ప్రమాదం లేదన్నారు. అయినప్పటికి గురువారమంతా డాక్టర్లు చికిత్స అందించి అబ్బరే ్వషన్‌లో ఉంచారు. గురువారం ఐసీడిఎస్ పీడీ లీలావతి, అదనపు జిల్లావైద్యాధికారి శారదా బాయి, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, పాములపాడు తహశీలా ్దర్ సుభద్రమ్మ, ఎంపీడివో చంద్రశేఖ రులు చిన్నారుల ఆరోగ్యపరిస్థితి తెలుసుకొని మిట్టకందాల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీ లించి అస్వస్థతకు గల కారణాలు తెలుసు కున్నారు. ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి కాశీం వలి అంగన్‌వాడీ కేంద్రంలోని పాలు, గుడ్లను టెస్టింగ్ కోసం శాంపిల్స్ తీసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యపరిస్థితి బాగుండడంతో డాక్టర్లు సాయంత్రం డీశార్జ్ చేశారు.

## అస్వస్థతపై విచారణ చేసిన రాష్ట్ర శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ :

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

అంగన్వాడీ చిన్నారులు అస్వస్థతకు గురికావడం పట్ల రాష్ట్ర శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మిట్టకందాల గ్రామంలో రాత్రి 9 గంటల సమయంలో



## జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ..




పాములపాడు మండల పరిధిలోని మిట్ట కందాల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో 9 మంది చిన్నారులకు అసస్తకు గుర్రై వాంతులు విరేచనాలు అధికంగా కావడంతో వెంటనే జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ రంగంలోకి దిగి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి చిన్నారుల ఆరోగ్య జాగ్రత్తలపై పర్యవేక్షణ చేశారు.

ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మాట్లాడుతూ.. మిట్ట కందల మిట్ట కందల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో జరిగిన సంఘటనపై అన్ని విధాలుగా చొరవ తీసుకుంటున్నామని వివరించారు ముఖ్యంగా గ్రామంలో మంచినీరు ఆహారం తదితర అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని తెలియజేశారు చిన్నారుల ఆరోగ్య జాగ్రత్తలపై తెలుసుకునేందుకు మిట్ట కందల గ్రామం చేరుకొని చిన్నారులతో ఇంటింటికి ఆరోగ్య జాగ్రత్తలు అడిగి తెలుసుకుంటామని అన్నారు ల్యాబ్ రిపోర్టులు వచ్చేవరకు పూర్తి వివరాలు చెప్పలేమని మీడియా ముందు తేల్చి చెప్పారు వీరి వెంట ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక అర్బన్ సీఐ రాము పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రాలయం సర్కిల్ కార్యాలయం తనిఖీ

**- పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించండి ; జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్**



**మంత్రాలయం, నవంబరు20, ప్రభాతవార్త;**

మంత్రాలయం సర్కిల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి, పెండింగ్ కేసుల వివరాలను సీఐ రామాంజులను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా మంత్రాలయం సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలను పూర్తి సా ్థయిలో అడ్డుకట్ట వేసి, ప్రజలకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించాల న్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. ఎస్పీ వెంట పోలీసులు ఉన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలకు

# మోక్షం ఎన్నడో..!

**- అన్నదాతలకు అండగా నిలవని వ్యవసాయశాఖ అధికారులు**



**బండిఆత్మకూరు, నవంబరు 20, ప్రభాతవార్త:**

దేశానికి పట్టెడు అన్నం పెట్టె రైతన్న నేడు పట్టెడు అన్నం కోసం ఎదురుచుస్తున్నారు. అకాల వర్షాలు, విపరీతైన తెగుళ్ళతో తీవ్రంగా పంట దిగుబడులు తగ్గిపోవడంతో రైతు వెన్నులో వనుకు పుడుతుంది. మూలిగే నక్కపై తాడికాయపడ్డట్టు దిగుబడి లేక అల్లాడుతున్న అన్నదాతకు మద్దతు ధర లేక తల్లడిల్లుతున్నాడు. అయితే అన్నదాతకు అండగా నిలవాల్సిన వ్యవసాయ అధికారులు మాత్రం రైతులకు మద్దతు ధర కల్పించాలని వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అలోచన చేసే ప్రసక్తిలేకపోవడం అన్నదాతల్లో కలవరం మొదలవుతుంది. బండిఆత్మకూరు మండలంలో ఇప్పటికే ఈర్నపాడు, కడమలకాల్వ, వెంగల్‌రెడ్డి పేట, బండిఆత్మకూరు, కాకనూరు, సంతజూటూరు తదితర గ్రామాల్లో వరి కోతలు ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ.2500లు ఉండగా దళారులు సిండికెట్‌గా మారి



ధాన్యం నాణ్యత సరిగా లేదని సాకుచెబుతూ రూ.1400 నుండి రూ.1500 వరకు కొను గోలు చేస్తు అన్నదాతల శ్రమను దోచుకుంటు న్నారు. ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన ్నదాత లకు అండగా నిల వాల్సింది పోయి అన్నదాతల పరిస్థితిని గాలికివదిలేయడం ఏమిటో అర్థంకాని పరిస్థితి. గతంలో బండిఆత్మకూరు మండలంలో దళారులను పిలిపించి అధికారులు ప్రభుత్వం మద్దతు ధరకంటే తక్కువగా కొనుగోలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి ఎందుకు లేదో అన్నదాతలపై కనికరం చూపే అధికారి లేకపోవడం ఏమిటని అన్నదాతలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. పంట దిగుబడులు లేక మద్దతు ధర లేక అన్నదాతల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నా సంబంధిత అధికారులు మాత్రం నోరు మెదకపోవడం బాధకరం. మండల వ్యవసాయశాఖ మార్కెంటింగ్ శాఖ అన్నదాత దీనస్థితిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు కేంద్రాల ఏరా ్పటు అలోచించకుండా నిర్లక్ష్యం చేయడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై దృష్టిసారించాలని అన్నదాతలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# వైద్య సేవలపై.. కలెక్టర్ సిరి సమీక్ష

**: న్యూరాలజీ, యూరాలజీ ఓటీలు డిసెంబరు చివరికి పూర్తిచేయాలని ఆదేశాలు**





**కర్నూలు, హాస్పిటల్ నవంబర్ 20: ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రభుత్వం సర్వజన వైద్యశాలలో అకస్మిక తనిఖీ నిర్వహించారు. క్యాజువాల్టీ, ఎమర్జెన్సీ, మేల్ ఓపీ, క్రిటికల్ వార్డు, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ లలో రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది స్పందన గురించి కలెక్టర్ ప్రత్యక్షంగా ఆరాతీశారు. ఎమర్జెన్సీ వార్డులో పేషెంట్ బంధువులతో మాట్లాడి చికిత్స, సమయానికి ఔషధాల ఇవ్వడం, డాక్టర్ల స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. మేల్ ఓపీలో కేస్‌షీట్లు, రిజిస్టర్ ఎంట్రీలు సక్రమంగా లేవని గుర్తించిన కలెక్టర్, వివరాలను పూర్తిగా నమోదు చేయాలని వైద్యులకు ఆదేశించారు. ఏ కేసులు ఎక్కువగా వస్తున్నాయో తెలుసుకునేందుకు డయాగ్నోసిస్ వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలోని టాయిలెట్‌ల మరమ్మత్తులకు వెంటనే ఎస్టిమేట్ సిద్ధం చేయాలని, సూపర్ స్పెషాలిటీ విభాగంలోని న్యూరాలజీ, యూరాలజీ ఓటి పనులను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని సూపరింటెండెంట్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రి ప్రాంగణంలో పెరిగిపోయిన స్క్రాప్‌ను పరిశీలించిన కలెక్టర్ నెలలోపల తొలగించాలని, ఇన్ఫెక్షన్లకు అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. డయాగ్నోస్టిక్ బ్లాక్‌లోని సిటీస్కాన్ రూమ్, క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల పురోగతిని సమీక్షించారు. తర్వాత కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థినుల నివాస గృహాన్ని కూడా తనిఖీ చేసి, విద్యార్థినుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సుపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీ బాయ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రహ్మణ్యం, వైద్యులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో.. పోలీస్‌శాఖకు బోలెరో వాహనం

**- శాంతిభద్రతల నిర్వహణ, పోలీస్‌శాఖ బలోపేతం కోసం అప్పగింత**

**- నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి**

**నంద్యాల, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

శాంతి భద్రతల నిర్వహన నేర నియంత్రణ కోసం నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షేరాన్‌కు ఒక బోలెరో నియో వాహనాన్ని తన ఎంపీ నిధులతో అందజేయడం జరిగిందని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా కార్యాలయంలో ఎంపీ లాంఛనప్రాయంగా జెండా ఊపి బోలెరో నియో వాహనం ప్రారంభించారు. అనంతరం ఎంపీ డా.బైరెడ్డి శబరి, జిల్లా ఎస్పీలు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో పోలీసులు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సహాయం అందించడానికి ఇది చాల ఉపయోగకరంగా ఉంటుందని ప్రజా భద్రతను మెరుగుపరచడానికి పోలీస్‌శాఖను



బలోపేతంచేయడానికి ఈవాహనం అప్పగించామన్నారు. ఈవాహనం ప్రత్యేకంగా పె ట్రోలింగ్, చిన్నపిల్లలు, మహిళల భద్రత, అత్యవసర కాల్స్ కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీ ప్రభుత్వ మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తియాప్ సేవలు రూపొందించిందని పాఠశాలలు, కళాశాలల్లో పె ట్రోలింగ్, ఈవ్‌టీజింగ్, లైకింగవేధింపుల తదితర వాటి కోసం ఈవాహనాన్ని పోలీసు అధికారులు సంఘటన స్థలానికి బాధితులకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారన్నారు.

# మిరప పంటను నాశనం చేసిన.. దుండగులు..!

- **గడ్డి మందు కొట్టి మిరప పంటను నాశనం చేసిన దాయదులు...**
- **రూ.10 లక్షలు ఆస్తి నష్టం**
- **పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రైతు**



**మంత్రాలయం, నవంబరు20, ప్రభాతవార్త;**

రూ.2 లక్షలు అప్పు చేసి తనకున్న రెండున్నర ఎకరాల భూమిలో ఒక ఎకరాం సింగం బ్యాడిగ మిరప పంట సాగు చేసుకున్నాడు. మిరప పంట బాగా పండడంతో రైతు ఆనందంగా ఉన్నారు. చేతికి వచ్చిన పంట అమ్ముకుని వచ్చిన డబ్బులతో తెచ్చిన అప్పలు తీరుతాయని ఆశ పడ్డాడు. బాగ పండిన పంటను చూసి చుట్టుపక్కల ఉన్న దాయాదులు కడుపుమంటతో రాత్రి గడ్డి మందు కొట్టి నాశనం చేశారు. వివరాల్లోకి వెళితే.... మంత్రాలయం మండలం సూగూరు గ్రామంలో పింజారి మాబుసాబ్ అనే రైతుకు సర్వే నంబర్ 382/ఏలో రెండున్నర ఎకరాల పొలంలో ఒక ఎకరాలో మిరప పంటను సాగు చేసున్నాడు. పంట చేతికి వస్తున్న తరుణలోం దాయాదులు రాత్రి గడ్డి మందు మిరప పంటను నాశనం చేసినట్లు రైతు దంపతులు మాబుసాబ్, దస్తగిరమ్మలు అనుమానం వ్యక్తం చేశారు. పంట బాగా పండిందన్న కడుపు మంటతో తన దాయాదులే ఇలా చేశారని ఆరోపించారు. రూ.2 లక్షలు అప్పు తెచ్చి పంటను సాగుచేస్తే పంట చేతికొచ్చినా అమ్ముకుంటే రూ.10 లక్షలు ఆదాయం వచ్చేదని రైతులు తెలిపారు. గడ్డి మందు కొట్టడం వల్ల పంట నాశనమయ్యిందని, దీంతో రూ.10 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని, అప్పులు లో తీర్చాలని వారు ఆవేదన వ్యక్తం చేశరు. పంటను నాశనం చేసిన వారిపై పోలీస్‌స్టేషననలో ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని కోరారు.



## మంత్రి ఫరూక్ చేతుల మీదుగా..

# వనభోజన మహోత్సవం

**నంద్యాల, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

కార్తీక మాసం పురస్కరించుకొని నంద్యాల స్థానిక నూనెపల్లె ప్రాంతంలో పండుగవాతావరణం నెలకొంది. ఐరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ఆళ్లగడ్డ సునీత మరియు నాగులకట్ట ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో ఠాగూర్ స్కూల్ సమీపంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయ అవరణలో కార్తీక వనభోజన మహోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్దలతో జరిగింది. కార్యక్రమానికి న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం, భక్తుల మధ్య గడపడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని వనభోజనాల ద్వారా ప్రకృతిలో దైవాత్వాన్ని అస్వాదించే సంస్కృతికి కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్, వాకా వరప్రసాద్, గుద్దేటి వెంకటేశ్వర్లు, జెపి, బ్యాంకు తిమ్మయ్య, కౌన్సిలర్ చెరకు శ్రీదేవి, జివిఎల్ నారాయణ, దేవేంధర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, నాగకృష్ణ, రమణయ్య గౌడ్, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# ర్యాలీలతో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**కర్నూలు విద్య, నవంబరు 20, ప్రభాతవార్త:** సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవంబరు 14 నుంచి 20 వరకు సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారి డా.నాయకంటి మద్దయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. 14 నుంచి గురువారం బుక్స్ ఎగ్జిబిషన్, గ్రంథాలయ అవగాహన ర్యాలీ క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి. అయా పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడ్డాయి. ఈసందర్భంగా వారోత్సవాల ముగింపుకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిసంవత్సరం గ్రంథాలయ ఉత్సవాలు లైబ్రేరియన డా.మద్దయ్య మాదిగ అద్భుతంగా నిర్వహిస్తున్నారని విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని గ్రంథాలయల్లో లభించే పుస్తకాలు పోటీ పరీక్షల పుస్తకాలు మొదలు వాటిని ఉపయోగించుకోని విజ్ఞానాన్ని పెంచుకొని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన పోటీ పరీక్షలకు పుస్తకాలు నిరంతరం విద్యార్థులకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. సభాధ్యక్షులు డా.నాయకంటి మద్దయ్య మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథపఠనం గ్రంథాలయాలకు నిరంతరం ఉపయోగించుకునే ఉద్దేశంతోప్రతి సంవత్సరం కళాశాల గ్రంథాలయం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా హనుమాన్ వ్రతం



**వెల్దుర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన వెలసిన 51 అడుగుల అభయాంజనేయస్వామి దగ్గర హనుమద్ వ్రతం హనుమాన్ విగ్రహ వ్యవస్థాపకులు కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వందలాదిగా భక్తులు వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పూజకు కసాపురం ఇఒ పట్టువస్త్రాలను సమర్పించారు. వేకువ జామున నుంచి గణపతిపూజతో మొదలైన కార్యక్రమం హోమం, మహామంగళహారతి తీర్థప్రసాదాలతో ముగించారు. వైష్ణవ్ అభిలాష్ సుందరకాండ పారాయణం ప్రసంగం చేశారు. తమ్మిశెట్టి వడ్డెరామయ్య, లక్ష్మీదేవిల సంతానం రూ.10వేలు, వడ్డసుబ్బయ్యఆచారి జ్ఞాపకార్థం వీరి కుటుంబం రూ.10వేలు, యన్.రమేష్, యన్.రమాదేవివారి కుటుంబసభ్యులు రూ.15వేలు ఈ కార్యక్రమానికి విరాళంగా అందించారు. కె.సోమయ్యఆచారి దంపతులు హోమంకు ఖర్చు చేశారు. భక్తులందరికి అల్లుగుండు వెంకటేశ్వర్లు అన్నసంతర్పణ చేయించారు. పూజా కార్యక్రమాల అనంతరం వెల్దుర్తి పట్టణ పురవీధుల్లో హనుమాన్ ఉత్సవ విగ్రహంతో గ్రామోత్సవం మేళతాళాలు, భాజభజంత్రీలతో చేశారు. రాత్రి భక్తాదులకు అల్పాహారాన్ని బొరుగులబట్టి పెద్దయ్యచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కసాపురం ఆలయకమిటీ ఛైర్మన్ సుగుణమ్మ, ఇఒ విజయరాజు, మాజీ ఎంపిపి బొమ్మనదశరథరామిరెడ్డి, లలితపీఠం సుబ్బిస్వామి, రామిరెడ్డితాత, సుకులమ్మచోట్కూరు, లక్ష్మీరెడ్డి, హుసేనాపురం లద్దుభవాని, నాగయ్య, పుట్లూరుమారెమ్మ, ఉపాసకుడు బజారు, పెద్దటేకూరు యల్లప్పస్వామి, గురుస్వామి గోవిందు, డాక్టర్.రఘునాథరెడ్డి, ఐరన్‌షాపు రాము, పామయ్యయాదవ్, మూలవిరాట్ విగ్రహదాత తమ్మిశెట్టి వడ్డె చిరంజీవి, పీఠాధిపతులు, ఆధ్యాతికవేత్తలు పాల్గొన్నారు.

## 23న ఉచిత రక్తనాళాల, కంటి వైద్య పరీక్ష శిబిరం



**ఆదోనిలీగల్, నవంబరు 20, ప్రభాతవార్త;** పట్టణంలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా), ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ఉచిత రక్త నాళాల, కంటి వైద్య పరీక్షా శిబిరం ఆదోనిలోని మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు అవోపా, వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక కార్యాలయంలో అందుకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఏషియన్ వ్యాస్కులర్ ఆసుపత్రి, నంద్యాల శాంతిరాం ఆసుపత్రి, ఎన్‌టీఆర్ వైద్యసేవ (ఆరోగ్య శ్రీ) ద్వారా ప్రముఖ ఎన్నారై కాకుబాల్ నగేష్ సౌజన్యంతో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో అర్హులైన వారికి రూ.4500 విలువ గల రక్త నాళాల పరీక్షలు, కన్సలిoగ్ సర్వీసులు, అర్హులైన వారికి డాక్టర్ల సలహా మేరకు ఉచిత కంటి శుక్లం ఆపరేషన్లు జరుగుతాయన్నారు. ఆసుపత్రిలోనే వసతి భోజనం, మందులు, రానోపోనూ రవాణా ఖర్చులు చెల్లిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7337321810 (రక్త నాళాలకు సంబంధించి), 9980269662 (కంటి క్యాంపుకు సంబంధించి) నంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్‌షెడ్ పనులను పరిశీలించిన నాబార్డు అధికారి



**గడివేముల, నవంబరు 20, ప్రభాతవార్త;** మండలంలోని చేనకపల్లి పొలిరమేరలో జరిగిన వాటర్ షెడ్ పనులను గురువారం నాబార్డు జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ కె.ఆర్.కార్తీక్ దొర్రై పరిశీలించారు. ఈ సందర్భంగా గని గ్రామంలో రైతులతో, కమిటీ సభ్యులతో సమావేశమై మాట్లాడారు. రైతులతో నాబార్డు అధికారి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పొలాల్లో చేపట్టిన చెక్‌డ్యాం పనులను పూర్తి చేయాలన్నారు. చెక్ డ్యాం వద్ద చేప్టిన రాతి కట్టడాల పనులను పరిశీలించారు. రైతులు పండ్ల తోటల పెంపకంపై నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధగా పండ్ల తోటలపైన శ్రద్ధ వహించాలన్నారు. జీవనోపాధిలో భాగంగా నిరుపేదలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవయూత్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, డైరెక్టర్ నరసింహులు, ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీనారాయణ, ఇంజనీర్ హరిబాబు, వ్యవసాయ సమన్వయకర్త సత్యవర్ధన్, రైతులు రంగస్వామి, దేవస్థానం చైర్మన్ రామకృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**: పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన బాధితా కుటుంబ సభ్యులు**



**దేవనకొండ, నవంబరు 20, ప్రభాతవార్త;** పత్తికొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ చేతులమీదుగా దేవనకొండ మండలం నేలతలమర్రి గ్రామానికి చెందిన ఈడిగ ప్రతాప్‌కు రూ.1,75,204 చెక్కును సిఎం రిలీఫ్ ఫండ్ కింద అందజేశారు. ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బాధితా కుటుంబ సభ్యులు సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాధితా కుటుంబ సభ్యులు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌కు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, రాజశేఖర్గౌడ్, రాజగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శక్తి దివాస్



**జూపాడుబంగ్లా, నవంబరు 20,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జూపాడుబంగ్లా లోని మోడల్ స్కూల్లో ఏబివిపి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మిబాయి జయంతి సందర్భంగా శ్రీశక్తి దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై సంజీవ పాల్గొని మాట్లాడుతు నేటి సాజంలో విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాలు గుర్తుపెట్టుకొని మంచి దారిలో నడవాలని, మీకు ఎలాంటి సమస్య ఉన్న పోలీసుల సహకారం ఉంటుందని, సమాజంలో ఆకతాయిల వల్ల ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకొని వస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతు విద్యార్థులందరూ మీరు ఒక దేవుడు పట్టించినటువంటి గొప్పవారు మీరు అన్ని రంగాలలో రాణించి మంచి నడవడికతో కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలలో నిలవాలని యన సూచించారు. ఝాన్సీ లక్ష్మిబాయిని స్ఫూర్తి గా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. ఏబివిపి గత 77 సంవత్స రాలుగా విద్యార్థుల సమస్యల కోసం, దేశం కోసం పాటు పడుతున్నదని ఏబివిపి జిల్లా కన్వీనర్ యుగంధర్ తెలిపారు. ఏబివిపి నాయకులు చరణ్,నవీన్,దత్తు పవన్,రఘు,మధు,జగన్,షాహీద్ పాల్గొన్నారు.

## మాలల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర కమిటీలో స్థానం



**ఆళ్లగడ్డ, నవంబరు 20, ప్రభాతవార్తః** మాలల సమస్యల పట్లపోరాటాలు చేస్తున్న మా జాతీయ నాయకులు ఇమ్మానుయేలును ఆదర్శంగా తీసుకొని ఎంతో మంది రాష్ట్ర మాలమహానాడులో సభ్యులుగా చేరేందుకు ముందుకు వస్తున్నారని మాలమహానాడు (ఇమ్మానుయేలు వర్గం) నంద్యాల జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో ఆళ్లగడ్డ తాలూకలోని పలువురు రాష్ట్ర మాలమహానాడు సభ్యులుగా చేరారు. నూతన కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ సంఘంలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహేబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తు బడుగు బలహీనవర్గాలకు అండగా ఉండేందుకు రాష్ట్ర మాల మహానాడు జాతీయ నాయకుడు ఇమ్మానుయేలు సంఘాన్ని స్థాపించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని వారు తెలిపారు. అనంతరం నూతన సంఘం సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో నూతన సభ్యులు సత్యరాజు, వెలగల ఇమ్మానియేల్, మూల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విద్యార్థులకు జ్ఞాన సంపద కేంద్రాలు



**నందికొట్కూరు,నవంబరు 20,ప్రభాతవార్త:** గ్రంధాలయాలు విద్యార్థులకు జ్ఞాన సంపద కేంద్రాలని వాటిని వినియోగించుకొని ఉన్నత స్థానాలను పొందాలని పట్టణ సి.ఐ.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘు రామాచార్యులు అన్నారు. గురువారం పట్టణంలోని గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా సి.ఐ.మాట్లాడుతు విద్యార్థిని విద్యార్థులు ఒక లక్ష్యం ఎన్నుకొని చదవాలని, చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని , ఆన్‌లైన్ మోసాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు భవిషత్తులో ఉన్నత స్థానాలకు ఎలా వెళ్ళాలో దిశ నిర్దేశం చేశారు. అనంతరం వారోత్సవాలు సంధర్భంగా నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను బహుతులు ప్రధానం చేశారు. పి.పి.న్యాయవాది జి.మహేశ్వరుడు, అధ్యాపకులు జి.మద్దిలేటి, లైబ్రేరియన్ చంద్రకళ, రమాబాయి, గ్రంధాలయ పాఠకులు, గ్రంధాలయ శ్రేయోబిలాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు ఆర్థిక సహాకారం అంధిద్దాం



**పత్తికొండ, నవంబరు 20, ప్రభాతవార్త :** సహాకార సంఘాల ద్వారా రైతులకు ఆర్థిక సహాకారం అంధించి వారిని ఆదుకుందామని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని సహాకార సంఘాల అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు రైతులకు దీర్ఘకాలిక ఋణాలను అందించాలని, సబ్సిడిపౌ వ్యవసాయాదారిత పని ముట్లను అందించాలన్నారు. సబ్సిడిపై ఎరువులు అంధించేందుకు కృషి చేయాలని అని తెలిపారు. పత్తికొండ, మారెళ్ళ, ఉప్పరపల్లి, మద్దికేర బురుజుల, కోయిలకొండ, క్రిష్ణగిరి, వెఉల్దర్థి సహాకార సంఘాల అధ్యక్షులు చందోలి రంగప్ప, ఎద్దులదొడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అప్పవేణు, ఆనంద్, ఎర్రిస్వామి, నక్క నాగరాజు, శేషాద్రి, రమాకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## సెలవు దినాలలో మినహాయింపు ఇవ్వాలి..!

**వెలుగోడు, నవంబరు 20, ప్రభాతవార్త :**



పదవ తరగతి పరీక్షల కోసం ప్రభుత్వం రూపొందించిన 100 రోజుల ప్రణాళికను సెలవు దినాలలో కాకుండా కేవలం పని దినాలలో మాత్రమే నిర్వహించాలని పిఆర్‌టియు నంద్యాల జిల్లా అధ్యక్షుడు వై.రాంపక్కిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాష,ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామాల జిల్లా పరిషత్, మండల పరిషత్, ఉన్నత ప్రాథమిక పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయుల చచేత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని ఆరు డిమాండ్లను సూచించారు. పిఆర్‌టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు సయ్యద్ మొయినుద్దీన్, అబ్దుల్ అహ్మద్, రాష్ట్ర నాయకులు నూర్‌మొహమ్మద్, హుసేన్ సాహెబ్, జిల్లా నాయకులు మహేష్, మునిరెడ్డి, బాపూజీనాయక్, మోమిన్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు



**హొళగుంద, నవంబరు 20, ప్రభాతవార్త;** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, గ్రంథాలయ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి దేవేంద్ర కోరారు. మండలకేంద్రమైన హొళగుందలో ఈనెల 14వ తేదీన ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఇందులో భాగంగా గ్రంథాలయ అధికారి దేవేంద్ర ఆధ్వర్యంలో వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పార్టీ మండల కన్వీనర్ తిప్పయ్య, బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, సీనియర్ పాత్రికేయులు అమీర్‌సాబ్‌లు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలను చదివి విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాజా పాల్గొన్నారు.

## ఆలయాల్లో అమావాస్య పూజలు

**హాలహర్వి, నవంబరు20, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గాదిలింగేశ్వరస్వామి, క్షేత్రగుడి ఆంజనేయస్వామి, బలుగోటేశ్వరస్వామి, బాపురం బసవేశ్వరస్వామి ఆలయాల్లో గురువారం అమావాస్య సందర్భంగా స్వాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా స్వాముల వారికి ఉదయం ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ తితర విశేష పూజలు నిర్వహిరచారు. సాయంత్రం నందికోలు, కోలాట, మంగళహారతులు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా గూళ్యం గాదిలింగేశ్వరస్వామి దర్శనం కోసం కర్ణాటక భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి మల్లన్న, ప్రకాష్, నీలాధర్ పాల్గొన్నారు.

## 10వ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



**గోనెగండ్ల, నవంబరు 20, ప్రభాతవార్త :** హస్టల్‌లో చదువుతున్న విద్యార్థిలు 10వ తరగతిలో పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత శాధించాలని అందుకు గాను ఇప్పటి నుంచే పట్టు దలతో కృషి చేయాలని బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాసులు,శిరిషా కోరారు.గురువారం గోనెగండ్లలోని బీసీ హస్టల్ నందు విద్యార్థులకు బెడ్‌సీట్,కార్పెట్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను పాటిస్తు ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి చదువుకొని పరీక్షలో మంచి మార్కులు సాధించాలని కోరారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం ఏర్పాటు



**వెల్దుర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని బ్రహ్మగుండం వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణతో తమలపాకుల పూజ చేశారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై ఆంజనేయస్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా క్రిష్టాపురం సర్పంచ్ తనయుడు యల్లస్వామి భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు. ప్రతి అమావాస్యకు యల్లస్వామి తనస్వంత ఖర్చులతో ఈ అన్నదానం చేస్తున్నందున ఆయనను పలువురు అభినందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాదం



**నందవరం, నవంబరు 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందవరంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మాతా బంగారం అమ్మతల్లి దేవాలయం నందు భక్తులు ప్రతి అమావాస్యరోజు అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం చేపడుతున్నారు. గురువారం అన్నదాన కార్యక్రమానికి దాతలుగా నందవరం గ్రామానికి చెందిన కొత్తపల్లి హైమావతి బసవరాజు అయ్యప్ప స్వామి దీక్షా భక్తులకు ప్రత్యేక పూజ నిర్వహించి భిక్ష అందజేశారు. దీక్షలో ఉన్న స్వాముల వారు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి దీవెన, అయ్యప్పస్వాముల దీవెనలు ఎల్లవేళల ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ భక్త బృందం పాల్గొన్నారు.

## మిట్టకందాలలో..అంగన్వాడి చిన్నారులకు అస్వస్థత..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చిన్నారుల తల్లిదండ్రులను విచారించారు. ముందుగా అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించి టాయిలెట్స్‌ను పరిశీలించి అంగన్‌వాడీ కార్యకర్త, అయాలతో అస్వస్థతకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో అస్వస్థతకు గల కారణాలు తెలుసుకొని పిల్లలకు ఇంటివద్ద ఏమైనా పెట్టారా అని అడిగారు. గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా అని అరాతీశారు. అనంతరం రికార్డులను పరిశీలించి పిల్లల బరువులపై అరాతీసి కోడుగుడ్లు, స్టాక్‌ను పరిశీలించారు. పూర్తి విచారణ అనంతరం తగు చర్యలుంటాయని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ నాగజ్యోతి, పీడీ లీలావతి, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైద్యం



**పత్తికొండ, నవంబరు 20, ప్రభాతవార్త :** పట్టణ సమీపంలో హోసూరు రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు రూరల్ ట్రైబల్ డెవల్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో స్పెలిస్టు వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమసమన్వకర్త మరియు అసంక్రామిత వ్యాధుల నియంత్రణ అధికాఆరి డాక్టర్.మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతు వయస్సు పెరిగేకొద్ది సంతోషంగా జీవించాలి కాబట్టి పెద్దలను కుటుంబ సభ్యులు ఆప్యాయతతో,ప్రేమతో పలకరిస్తే వారు సంతోషంగా ఉంటారని తెలిపారు. వృద్దులలో సాధారణంగా ఆరోగ్య సమస్యలు వినికిడి లోపం, దృష్టి సమస్యలు, కీళ్ళ నొప్పులు,గుండెజబ్బులు, జ్ఞాపక శక్తి సమస్యలు ఉంటాయని వారిని ప్రేమగా చూసుకుంటే సమస్యల నుండి బయటపడుతారని ఆయన తెలిపారు. స్త్రీ వ్యాధి నిపుణులు కల్పనా, జనరల్ మెడిసిన్ మమతాప్రియా, ఆర్థో వైద్యులు డా.రాఘువనాయుడు, కంటి వైద్య నిపుణులు డా.రవికిరణ్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలను విద్యార్థులు వినియోగించుకోవాలి



**ఆస్పరి, నవంబరు 20, ప్రభాతవార్త :** విద్యార్థులు గ్రంధాలయాలను వినియోగించుకోవాలని భాజాపా తాలుకా ఇంచార్జ్ దుమ్మా వెంకటరాముడు, జిల్లా కేడిసిసి మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర కోరారు. గురువారం ఈ నెల 14నుండి 20 వరకు నిర్వహించిన 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను గ్రంధాలయాధికారి విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతు విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాలంటే గ్రంధాలయాలకు వెళ్ళి పుస్తకాల పఠనం చేసి జ్ఞానన్ని పెంపొందు కోవాలన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా నిర్వహించిన వక్తృత్వం, క్విజ్, వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ సంజన్న, జనసేన మండల కన్వీనర్ అరవింద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిమూర్తి, ఉపాధ్యాయులు గోరంట్లయ్య, తేదేపా నాయకులు సతీష్‌కుమార్,విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు,

## నేడు కొలిమిగుండ్లలో స్వచ్ఛ భారత్



**కొలిమిగుండ్ల, నవంబరు 20, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో నేడు మండలంలోని పంచాయితీ కార్మికులందరు కొలిమిగుండ్ల మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని గ్రామపురవీధులను క్లీన్‌చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొలిమిగుండ్ల మండల ఎంపీడివో దస్తగిరిబాబు తెలిపారు.

## ఎమ్మెల్యే కోట్ల చొరవతో 15 ఏళ్ళ సమస్య పరిష్కారం



**బేతంచెర్ల, నవంబరు 20, ప్రభాతవార్తః** మండల పరిధిలోని సిమెంటు నగర్‌లో 15 సంవత్సరాలుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న ఓ కాలనీ వాసులకు ఎమ్మెల్యే కోట్ల ప్రత్యేక చొరవచూపడంతో పరిష్కరం లభించింది. పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీ ఎదురుగా పలువురు కార్మికులు 15 సంవత్సరాలుగా నివాసం ఉంటు న్నారు. అయితే తాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎంతో మంది ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని వాపోయారు. ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఒక్కసారి ఫ్యాక్టరీ కార్మికుల సమస్యల కోసం వచ్చినప్పుడు తమ సమస్యను విన్నవించడంతో వెంటనే అధికారులు పైపులైన్ వేసి తాగునీటి సమస్యను పరిష్కరించారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమస్య పరిష్కారంలో తమవంతు చొరవతీసుకున్న వర్ధన్‌రెడ్డి, సిఐ డి వెంకటేశ్వర్‌రావులకు కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాల తనిఖీ



**ఆళ్లగడ్డ, నవంబరు 20, ప్రభాతవార్తః** పట్టణంలోని పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు గురువారం అకస్మికంగా తనిఖీచేశారు. స్థానిక మంజునాథ్ ట్రేడర్స్ దుకాణంలో మండల వ్యవసాయ అధికారి కిశోర్ కుమార్‌రెడ్డి, కోరమండల్, గ్రోమోర్ కంపెనీలకు చెందిన ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎరువులు విక్రయించినప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని దుకాణాదారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు



**రుద్రవరం, నవంబరు 20, ప్రభాతవార్తః** గ్రంధాలయాలు విజ్ఞానానికి భాండాగారాలని రుద్రవరం మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లింగమ్మ, స్పెషల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉమా మహేశ్వరీ, ఆర్ నాగులవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంధాలయంలో నిర్వహించిన 58వ గ్రంధాలయ వారోత్సవాల ముగింపుకార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గ్రంధాలయ అధికారి జి శౌరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20వ తేది వరకు గ్రంధాలయ వారోత్సవాలు జరిగాయన్నారు. ఇందులో స్వాతంత్ర్య పోరాటంపై స్వాతంత్ర్య సమరయోధుల ప్రసంగాలు, పుస్తక పఠనం మాదకద్రవ్యాలపై అవగాహన,విద్యార్థిని విద్యార్థులక చిత్రలేఖనం,వ్యాసరచన వకృత్వపు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన పరువు పందెం, మిజికల్ చైర్స్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రతి విద్యార్థి గ్రంధాలయంలో ఉన్నటువంటి పుస్తకాలను ప్రతిదినం చదవడం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు పుస్తకాలను తప్పనిసరిగా చదవాలన్నారు. ఉపాధ్యాయురాలు పద్మావతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మణ సమస్యల పరిష్కారమే చైతన్యవేదిక లక్ష్యం



**ఆళ్లగడ్డ, నవంబరు 20, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని బ్రహ్మణ కుటుంబాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారం కోసం కృషిచేయడమే చైతన్యవేదిక లక్ష్యమని బ్రహ్మణ చైతన్యవేదిక నాయకులు పివిఎస్‌వి ప్రసాద్‌రావు, సుగూరు రఘునాదరావు, బ్రహ్మన చైతన్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కెపివి సుబ్బారావులు తెలిపారు. గురువారం ఆళ్లగడ్డలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఎన్నికల్లో టీడీపీ గెలుపుకోసం రాష్ట్రంలో కృషిచేసిన నాయకులతో బ్రహ్మణ చైతన్యవేదిక రాష్ట్ర నాయకుడు డోక్కా జగన్నాధం బాబు, సిరిపురం శ్రీధర్ శర్మలు ఉన్నారన్నారు. వారు 2014 నవంబరు 20న గుంటూరులో సమావేశం ఏర్పాటు చేశారని నేటికి పుస్కరకాలం అయిందని నేటి వరకు బ్రహ్మణ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీడీపీ గెలుపే లక్ష్యంగా బ్రహ్మణ చైతన్యవేదిక పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో బ్రహ్మణ సమస్యలపై పత్రిక పోరాటం చేసిన సంఘం చైతన్యవేదిక అన్నారు. 2024 ఎన్నికల తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేషన్ పూర్తి ఏర్పాటు చేశారని ఇప్పుడు బ్రహ్మణ సమస్యలు పరిష్కరించడానికి కార్పొరేషన్ పూర్తిస్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమైన సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే బాధ్యత కార్పొరేషన్ పాలకమండలిదే అని తెలిపారు.

## బైక్ ఛోరీ

**మహానంది, నవంబరు 20, ప్రభాతవార్తః** మహానంది మండల పరిధిలో బుక్కాపుం గ్రామంలో బైక్ చోరీ అయింది. గ్రామానికి చెందిన నల్లబోతుల శ్రీనివాసులు తన బైకును బుధవారం రాత్రి ఇంటిముందు ఉంచినట్లు తెలిపారు. ఉదయం చూసే సరికు బైకు కనిపించడం లేదని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## 26న పట్టుబడిన వాహనాలకు వేలం

**ఆదోనిటౌన్, నవంబరు 20, ప్రభాతవార్త;** ఆదోని పరిధిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 26వ తేదీన స్థానిక ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సైదుల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వేలం పాటల్లో పాల్గొనే వారు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

# గూడూరులో కోటి సంతకాల సేకరణ విజయవంతం



గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త : వైద్య విద్యను ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైసీపీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ గూడూరులో విజయవంతమైంది. గురువారం గూడూరు పట్టణంలో కోడుమూరు అసెంబ్లీ వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో సాగిన నిరసన కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి భారీగా జనం తరలొచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ అస్లాం,రెండవ చైర్మన్ లక్ష్మన్న,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,పట్టణ వైసీపీ అధ్యక్షులు అబేలు పాల్గొన్నారు. ముందుగా స్థానిక వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో నిర్వహించిన కోటి సంతాల సేకరణకు ప్రజలు భారీగా తరలొచ్చి సంతకాలను చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధనాలకు ప్రజలు విస్మరిసు_న్నారన్నారు. సామాన్య ప్రజలకు వైద్య విద్యను ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు పనుతొందన్నారు. రాష్ట్రంలో ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి తీసుకురాలేనంతగా మెటికల్ కాలేజీలను మంజూరు చేసిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలను పూర్తి చేయలేక చేతులెత్తిసిందన్నారు. అంతే గాక వైద్య విద్యను వ్యాపారంగా మార్చేందుకు పూనుకోవడం వల్ల సామాన్య ప్రజలకు రాబోయో రోజుల్లో వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. అందుకే ఈ విధానాలను ఎండగట్టేందుకే వైసీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజా ఉద్యమాన్ని ఊరురూ తీసుకు వెళ్దామని పిలుపునిచ్చారు. స్థానిక వైసీపీ నాయకులు నందకిశోర్, మోహన్‌బాబు, రామాంజినేయులు, దివాకర్‌రెడ్డి, మాధవస్వామి, రామచంద్రుడు, గంగాధర్, ఆంజినేయులు, మధు, సుంక్న, శివ పాల్గొన్నారు.

## సతిమణి పలుచాని లీలావతి మృతి





పగిడ్యాల, నవంబరు 20, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటకు చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నేత పలుచాని విజయమోన్‌రెడ్డి సతీమణి పలుచాని లీలావతి (75) గురువారం తెల్లవారు ఝామున అకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. లీలావతి మృతిచెందంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పలుచాని లీలలవతి మృతి చెందిన సమాచారం తెలియడంతో ఉమ్మడి కర్నూలు జిల్లా సహకారబ్యాంకు మాజీ చైర్మెన్ వైఎస్ఆర్‌సిపి నాయకురాలు ఎస్‌వి. విజయమనోహరి, మాజీ జెడ్పీటిసి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి నాగశేనారెడ్డి, నాయకులు మద్దిలేటిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు పలుచాని లీలావతి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. లీలావతి మృతికి సంతాపంతోపాటు పలుచాని కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.

## విద్యతో పాటు విజ్ఞానం అవసరం

**– తిరివీధి సాయిప్రసాద్ – ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు..**



వెల్దుర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త : విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞానం అవసరమని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధిసాయిప్రసాద్ అన్నారు.స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారిణి తోటమ్మ అధ్యక్షతన 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయిప్రసాద్‌తో పాటు బిసి బాలికల వసతిగృహ సంక్షేమ అధికారిణి గిరిజాదేవి, కర్నూలు నగర ఆధ్యాత్మికవేత్త అనంత అనిల్, ఇరిగేషన్ ఏఇలు రాజు, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గొప్పగొప్ప వ్యక్తులు పుస్తక పఠనంతోనే జ్ఞానం పొంది ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకొని శ్రీవిద్యానికేతన్, శ్రీ సత్యసాయి హైస్కూల్, బిసి బాలికల ఉన్నతపాఠశాల, బిసి బాలికల వసతి గృహం విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు, పాల్గొన్న వారికి ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. గంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్, గ్రంథాలయాధికారిణి వి.తోటమ్మ, బిసి బాలికల వసతిగృహ సంక్షేమ అధికారిణి గిరిజాదేవి, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, ఉపా ధ్యాయులు పరశురాం, లక్ష్మీనారాయణ, గ్రంథాలయ కమిటీసభ్యులు బీబమ్మ, మేరి పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 58వ గ్రందాలయ వారోత్సవాలు



కోవెలకుంట్ల, నవంబరు 20, ప్రభాతవార్త : 58వ గ్రందాలయ వారోత్సవాలు బుదవారములో ఘనంగా ముగిశాయని గ్రందాలయ అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు. ఈ నెల 14నుండి 19 వరకు 58వ గ్రందాలయ వారోత్సవాలు నిర్వహించడము జరిగింది.అందులో బాగంగా విద్యార్తులు వివిద రకాల పోటీలు నిర్వహించడము జరిగింది. గురువారము వారిందరికి బహుమతులను ప్రదానోపాద్యాయులు అంద చేశారని చెప్పారు.

## కూటమీ ప్రభుత్వంలోనే రైతన్నల సంక్షేమం



గోనెగండ్ల, నవంబరు 20, ప్రభాతవార్త : కూటమీ ప్రభుత్వంతోనే రైతన్నల సంక్షేమం జరుగుతుందని మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు,సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజినేయులు, టీడీపీ మైనార్టి నాయకులు బేతాల బడేసాబ్ అన్నారు.గురువారం కేంద్రమైన గోనెగండ్లలో అన్నదాత సుఖీభవ పథకం ద్వార లబ్ధిపొందిన రైతులు సంభరాలు జరుపుకున్నారు.మండల టీడీపీ కార్యాలయం దగ్గర కూటమీ నాయకులు పీఎం నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు,డీప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు మొత్తం ఏడు వేలరూపాయలు రైతుల ఖాతాలలో జమ అయ్యాయని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమీ నేతలు మాట నిలబెట్టు కున్నారని వారు గుర్తు చేశారు. పట్టణ అధ్యక్షుడు మహల్ రహంతుల్లా, నూరఅహ్మద్, భారతం రహంతుల్లా, అడ్వకేట్ చంద్రశేఖర్, మురళినాయుడు,కాంట్రాక్టర్ షేక్షవలి,అక్బర్‌వలి,ఫక్రుద్దిన్, మిన్నల్ల, జనసేన నాయకులు గానుగ భాషా,బీజేపీ నాయకులు,గద్వాల రవినాయుడు,రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు ప్రొత్సాహక బహుమతులు



కోడుమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో గత వారం రోజులుగా సాగిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు విద్యార్థులను ఎంతో అలరించాయి. గురువారం ఇక్కడ జరిగిన సమావేశంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన,క్విజ్ పోటీలల్లో విజేతలుగా నిల్చిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి అశోక్ ప్రొత్సాహక బహుమతులను అందజేశారు. జరిగిన కార్యక్రమాన్ని ఉద్ధేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు మాట్లాడారు. విద్యార్థులకు బాల్య జీవితం నుంచి పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. అంతే గాక విద్యార్థులకు పోటీ పరీక్షల్లో రాణించాలంటే చిన్ననాటి నుంచే విజ్ఞానం అందించే పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు విద్యార్థుల బావితరాలకు ఉపయోగపడే పుస్తక పఠం అందించే గ్రాంథాయల కార్యాలయాన్ని సందర్శించాలన్నారు. ఈ వారోత్సవ కార్యక్రమాలు ముగిసాయి. అద్యాపక బృందం మదీన పాటి, ఉస్మాన్, కిశోర్, సోనీ, గాజుల క్రిష్ణమోన్, విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామి పాల్గొన్నారు.

## గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం

**– ఎంపీపీ తనయుడు ఈసా, వైఎస్సార్సీపీ నాయకుడు శేషప్పలు**



హొళగుంద, నవంబరు20, ప్రభాతవార్త; హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సంపు నిర్మాణం పనులను శరవేగంగా సాగుతున్నాయని,దాదాపుగా 50శాతం పనులు పూర్తి అయ్యాయని, త్వరలోనే మిగిలిన 50 శాతం పనులను పూర్తి చేస్తామని ఎంపీపీ తనయుడు ఈసా, వైఎస్సార్సీపీ నాయకుడు శేషప్పలు అన్నారు. ఈ మేరకు వారు తాగునీటి సంపు పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ 2.5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం గల నీటి సంపును రూ.19 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో తాగునీటి సంపును నిర్మిస్తున్నామన్నారు. నీటి సంపు నిర్మాణ పనులు పూర్తి అయితే ప్రజలకు తాగునీటి సమస్య ఉండదన్నారు. జెడ్పీటీసీ బావ శేషప్ప, ఎంపీటీసీ మల్లికార్జున, నాయక్ ఉన్నారు. సంపు ఏర్పాటు కానుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు చదువుపై శ్రద్ధచూపాలి



రుద్రవరం, నవంబరు 20, ప్రభాతవార్త : విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు అవ్వకుండా చదువుపై శ్రద్ధచూపాలని ఎస్ఐ మహమ్మద్ రఫీ అన్నారు. మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో అవేర్‌నెస్ ప్రొగ్రామ్ నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు అలవాటు పడకుండా మంచి చదువుతో మీ జీవితాలను తీర్చిదిద్దుకొని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. అలాగే మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలను వమ్ముచేయకుండా విద్యలో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. విద్యార్థులు ఒకరినొకరు స్నేహ స్వభావం కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఏఎస్ఐ రాంభూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీలకు విద్యార్థిని ఎంపిక



మంత్రాలయం, నవంబరు 20, ప్రభాతవార్త ; జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని బి.రాధమ్మ ఎంపికైనట్లు హెచ్‌ఎం విఠోభరావు తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక పాఠశాలలో విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ బుధవారం ప్రకటించిన ఏపీ అండర్ 19 స్కూల్ గేమ్స్ సెపక్‌తక్రా విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాధమ్మ ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 5, 6వ తేదీల్లో కర్నూలు జట్టు తరపున పాల్గొని నెల్లూరు మరియు ఈస్ట్ గోదావరి జట్లపై ఆడి మంచి ప్రతిభ చూపి గెలిచిందన్నారు. జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలు డిసెంబర్‌మూడో వారంలో రాజస్థాన్ రాష్ట్రంలో జరుగుతాయని, అండర్-19 స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తమ పాఠశాల నుంచి విద్యార్థిని రాధమ్మ పాల్గొంటుందన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వీరేష్‌రావు, రామచంద్ర, అనురాధ, ఉమామహేశ్వరి, పాపన్న, రవీంద్ర, నరసింహరాజు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం



చిప్పగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త : గ్రంథాలయాలు (విజ్ఞాన కేంద్రాలు) దేవాలయాలతో సమానమని చిప్పగిరి గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలను విద్యార్థులతో కలిసి అధికారులతో ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల కార్యక్రమానికి ఎంపీడీవో అల్లాబకాష్, ఎంఈఓ సావిత్రి, ఎంఈఓ 2 పరుక్, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు గోవర్ధన్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్‌తో పాటు జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా ముఖ్య అతిథులుగా వచ్చిన మండల స్థాయి అధికారులకు గ్రంథాలయ అధికారి శాలువాతో సన్మానం చేశారు. ఎడు, ఎనిమిది, తరగతులలో క్రీడలలో రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ మారుమూల మండల కేంద్రమైన చిప్పగిరిలో గ్రంథాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచి మంచి పత్రికలను పుస్తకాలను విద్యార్థులు చదువుకొని తమ యొక్క జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. చదవడం వల్ల ప్రపంచంలో ఏం జరుగుతుందో ప్రతి ఒక్కరికి తెలుస్తుందని దీనివల్ల జ్ఞానం పెరుగుతుందన్నారు. ఆకాశాన్ని చిన్నతనం నుండి ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు, చిప్పగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన టిప్పర్‌కు జరిమానా



ప్యాపిలి, నవంబర్ 20, ప్రభాతవార్త : కాలం చెల్లిన టిప్పర్ కు జరిమానా విధించినట్లు ఆర్టీవో క్రాంతికుమార్ తెలిపారు. మండల పరిధిలోని కలచట్ల గ్రామంలో ఎర్ర మట్టి తోలుతుండగా పట్టుకొని రికార్డులు లేక పోవడం వల్ల రూ 1,17,000ల జరిమానా విధించినట్లు వివరించారు. టిప్పర్ వాహనం ప్యాపిలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహనం పట్టుకున్న వెంటనే రాజకీయ నాయకులు ఫోన్ చేసి వదిలిపెట్టాలని చెప్పగా అటువంటిది ఏమీ లేదని, నిబంధనల ప్రకారం విధులను నిర్వహిస్తామని చెప్పినట్లు సమాచారం.

## నాన్ లోకల్ సమస్యపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వినతి



ఎమ్మిగనూరు, నవంబర్ 20, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రేష్ఠ పథకం ద్వారా ఎంపికై వివిధ రాష్ట్రాల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులను లోకల్ విద్యార్థులుగా గుర్తించాలని ఏపీ శ్రేష్ట పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. శ్రేష్ఠ పథకం తల్లిదండ్రులు మాట్లాడుతూ.. 2022 సంవత్సరం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రేష్ఠ పథకం ఎస్సీ విద్యార్థులకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 20 తో వరుసగా నాలుగు సంవత్సరాలు రాష్ట్రంలో చదవాలని నిబంధనల ప్రకారం ర్యాంకులు ఆధారంగా ఆయా రాష్ట్రాల లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చిన విధంగానే శ్రేష్ఠ పథకం ద్వారా ఎంపికై వివిధ రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థు లకు స్థానికత వర్తింప చేయాలనీ డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని దీని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి లేఖ వ్రాసినట్టు తెలిపారు. ఎస్సి పేద విద్యార్థులకు అన్యాయం జరగకుండా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏఐఎస్‌ఎఫ్ మాజీ నాయకులు, సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న. శ్రేష్ఠ విద్యార్థుల తల్లిదండ్రులు భీమన్న పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థులచే టీకాలపై అవగాహన కార్యక్రమం




కర్నూలు విద్య, నవంబరు 20, ప్రభాతవార్త : మైపర్ ఫార్మసీ సెకండియర్ విద్యార్థులు డా.స్టెల్లా ప్రేరణ మరియు మార్గదర్శకత్వంలో ఎన్‌పిడబ్ల్యు -2025 థీమ్ అడ్వకేట్ వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజ ఆరోగ్యంతో టీకాల పాత్రవ్యాధుల నివారణ,ప్రాధాన్యత,ప్రజారోగ్య భద్రతలో టీకాల ప్రభావం వంటి అంశాలను విద్యార్థులు వివరించారు. గురువారం శ్రీచైతన్య మహిళా కళాశాలను సందర్శించి అక్కడి విద్యార్థులు మరియు సిబ్బందికి టీకాలపై అవగాహన కల్పించారు.డా.సికిందర్,నవ్య,రేహెనా పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



నందవరం, నవంబరు 20, ప్రభాతవార్త : నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9వ తరగతిచదువుతున్న విద్యార్థి బి మహేష్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థిని పంపించడం జరిగిందన్నారు. ఆ పోటీల్లో విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ఎంపికైన సందర్భంగా నందవరం గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతి, అబ్దుల్ లతీఫ్, సూరజ్ మరియు ఎంపికైన విద్యార్థిని అభినందించడం జరిగింది. ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బసవరాజు, ఎల్లప్ప, శేఖరప్ప, నరసన్న, హనుమంతరావు, ప్రమీల, ఉమాదేవి, మద్దయ్య, రాఘవేంద్ర, రాజశేఖర్, నరసన్న, కోటేశ్వరాచారి, కే విజయలక్ష్మీ, ధర్మన్న, రామకృష్ణ, వి పరిమళ, రాజేష్, సుందర్, సి సాగర్ పాల్గొన్నారు.

## గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలని వినతి



హాలహర్వి, నవంబరు 20, ప్రభాతవార్త; గ్రామసేవకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం హాలహర్వి మండలం గ్రామ సేవకులు తహసీల్దార్ లక్ష్మీ నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామసేవకులు మహేష్, తిమ్మప్పలు మాట్లాడుతూ గ్రామసేవకుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశరు. గ్రామసేవకుల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసేవకులకు పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామసేవకుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై స్పందించిన తహసీల్దార్ లక్ష్మీనారాయియ మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి గ్రామ సేవకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసేవకులు అంజి, యల్లప్ప, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు డోన్ విద్యార్థుల ఎంపిక



డోన్, నవంబర్ 20, ప్రభాతవార్త : క్రీడా రంగంలో డోన్‌కు గర్వకారణంగా గురువారం నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడాకారుల ఎంపికలో నెహ్రు నగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ అండర్-14 పోటీలకు 7వ తరగతి విద్యార్థి ఎస్. ఫయాజ్, సాఫ్ట్‌బాల్ అండర్-14 పోటీలకు 7వ తరగతి విద్యార్థి ఈ. నాగేంద్ర అర్హత సాధించారు. బేస్‌బాల్ అండర్-17 కోచింగ్ క్యాంప్‌కు 9వ తరగతి విద్యార్థి హెచ్. జీవన్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తొగట సురేశ్ బాబు తెలిపారు. విద్యార్థుల ఎంపికలో తర్ఫీదు అందించిన వ్యాయామోపాధ్యాయుడు తేజ్ కుమార్, ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తొగట సురేశ్ బాబు, సహ ఉపాధ్యాయులు మోలాలి, సుభాన్, వేణుగోపాల్, రవికుమార్, లక్ష్మినాయక్, జగదీశ్ నాయక్ అభినందించారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి..!



పెద్దకడబూరు, నవంబర్ 20, ప్రభాతవార్త : ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి మేకల గ్రామంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు స్మశానంలో ఉన్న ముళ్ల కంపలను జెసిబితో తొలగించి స్మశానాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని చాలా రోజుల నుండి ముళ్ల కంప తో స్మశానానికి వెళ్లే గ్రామస్తులు ఇబ్బందులు పడే వారిని ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో కంపను తొలగించడం జరిగిందన్నారు అలాగే గ్రామంలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టడం జరుగుతుందని డ్రైనేజీ సిసి రోడ్లు లేని వార్డ్‌ల్లో పనులు చేపట్టేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు తాగునీటి సమస్యపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్న టీడీపీ నాయకులు



పాములపాడు, నవంబరు 20, ప్రభాతవార్త : నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అదేశాల మేరకు ఆత్మకూరులో చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ చిన్నారుల ఆరోగ్యపరిస్థితిని నందికోట్కూరు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ మంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ హరినాథ్‌రెడ్డి,కొత్తపల్లి, పాములపాడు కన్వీనర్లు రవీంద్రనాథ్‌రెడ్డి, లింగస్వామిగౌడ్‌లు చిన్నారుల ఆరోగ్యపరిస్థితి తెలుసుకొని తల్లిదండ్రులకు ధైర్యం ఇచ్చి ప్రభుత్వం అన్నివిదాల అండగా ఉంటుందని ఎలాంటి అధైర్యపడవద్దన్నారు.

## పెద్ద కంబలూరు పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ఎన్నిక వాయిదా



రుద్రవరం, నవంబరు 20, ప్రభాతవార్త : మండలంలోని పెద్ద కంబలూరు గ్రామ పంచాయితీలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యుల ఎన్నికలు గురువారం వాయిదా పడడం జరిగిందని ఎంపీడివో భాగ్యలక్ష్మీ తెలిపారు. ఆమె మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల పాలకవర్గ సభ్యుల ఎన్నిక నిమిత్తం నిర్వహించాల్సిన ఎన్నికల అధికారి మధ్యాహ్నం 2 గంటల సమయం అయినా రానందున ఎన్నిక వాయిదా వేయడం జరిగిందని ఆమె అన్నారు.

## దేశభవిష్యత్తు యువతపై అధారపడి ఉంది




కొత్తపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు నేటి యువతపై అధారపడి ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి అన్నారు. గురువారం విశ్వహిందూ పరిషత్ మరియు ప్రభుతవ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ 1, 2 ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి అధ్యక్షతన నషా ముక్త వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత మత్తుకు బానిసలుగా మారొద్దని దేశ భవిష్యత్తు నేటి యువతపైనే అధారపడిఉందన్నారు. చెడు వ్యసనాలకు లోనుకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలన్నారు. డాక్టర్ మోక్షేశ్వరుడు మాట్లాడుతూ దేశ జనాభాలో యువతశాతం ఎక్కువగా ఉన్నకారణంగా సమీప భవిష్యత్తులో అన్నిరంగాల్లో భారతదేశం నం.1గా ఎదుగుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ అసాంఘీకశక్తులు దేశాన్ని నిర్వీర్యం చేయడానికి యువతను ఆయుదంగా వాడుకుంటున్నారని యువత ఇటువంటి విషయాల్ల జాగురూకతతో వ్యవహరించాలన్నారు. డా.ఫక్రున్నిసాబేగం, అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి, అధ్యాపకులు మాదన్న, రోశన్న, డా.సోమశేఖర్, జి శ్రీనివాస్, ఆదినారాయణరెడ్డి, డా.వింధ్యవాసినీ దేవి, సాజిదా, డా.జాఫరున్నిసా పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యపరిస్థితిని పరిశీలించిన వైసీపీ నాయకులు



పాములపాడు, నవంబరు 20, ప్రభాతవార్త : వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అర్గనైజర్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైసీపీ నందికోటూ ్కరు ఇంచార్జీ దారా సుధీర్ అదేశాల మేరకు వైసీపీ నాయకులు అంగన్వాడి అరోగ్యపరిస్థితి తెలుసుకొని వారి కుటుంబ సభ్యలకు అన్నివిధాల సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెంకటేశ్వర్లు, శివలింగం, గోపాలు, యుగంధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవ సేవ దృక్పథం



చిప్పగిరి, నవంబర్, 20, ప్రభాతవార్త : 9 నెలల క్రితం అనంతపురం జిల్లా, రాయదుర్గం మండలం, బోధనాహాల్ గ్రామానికి చెందిన, అక్బర్ అలీ నసీమ దంపతుల కుమారుడు శర్మాస్ వలి గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతుండగా, అతనికి స్కిన్ ఆపరేషన్ చేయాలని అందుకుగాను 55వేల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలపగా, స్పందించిన తాడిపత్రి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం చిప్పగిరి బొమ్మను స్వామి దర్గా వద్ద బాధితునికి సంస్థ తరఫున 35వేల రూపాయలను అందజేశారు. ప్రధాన సలహాదారులు శ్రీరంగయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాల కిందట చిన్నగా 500 రూపాయలతో పదిమందితో కలిసి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవ సంస్థను ఏర్పాటు చేశామని ప్రస్తుతం 200 మందితో అతిపెద్దదిగా తయారైందని పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి అవసరం ఉన్న ఆపదలో ఉన్న సంస్థ తరఫున ఆదుకొనుటకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు . ఈ 35000 డబ్బులను శర్మాస్వలి స్కిన్ ఆపరేషన్కు వాడుకోవాలని అనవసరంగా ఖర్చు చేయవద్దని వారు సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శివశంకర్, వైస్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కరుణాకర్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, తో పాటు చిప్పగిరి పోతురాజుల రాజు పాల్గొన్నారు.

## బాపురంలో అభివృద్ధి పనులు

హాలహర్వి, నవంబరు 20, ప్రభాతవార్త; మండల పరిధిలోని బాపురం గ్రామంలో జోరుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బాపురం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా లింగాయతీ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అయితే టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాదరెడ్డి ఎంపీడీఓ వరలక్ష్మీతో మాట్లాడి మండల పరిషత్ నిధులతో లింగాయతీ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా లింగాయతీ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు లేక అవస్థలు పడ్డామని క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాదరెడ్డి అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు, డ్రైనజీ కాలువలు ఏర్పాటు చేయడం హర్షణీయమని గ్రామస్తులు తెలిపారు. బాపురం గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులను ఎంపీడీఓ వరలక్ష్మి పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాఘవేంద్రస్వామి, మంచాలమ్మవారిని దర్శించుకున్న వై.సీతారామిరెడ్డి

మంత్రాలయం, నవంబరు 20, ప్రభాతవార్త;



అమావాస్య సందర్భంగా మంత్రాలయంలో కొలువుదీరిన గ్రామదేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్రస్వామి వారిని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి గురువారం దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అంతకముందు శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి స్వామి వారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈయనతో పాటు రిటైర్డ్ తహసీల్దార్ వర్మ, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య పాల్గొన్నారు.

# ఆ బస్సుల్లో.. భద్రత ఎంత..!?

**- పరిమితికి మించి ప్రయాణం - చిన్నారుల ప్రాణాలతో చేలగాటం**
**- వరుసప్రమాదాలతో ఆర్టీవో అధికారులు మేల్కోనారా**



**బండిఆత్మకూరు, నవంబరు 20, ప్రభాతవార్త:** రేయిలేస్తే వెయ్యి గండాలు అని పల్లెటూర్లో సామెత తెలిసిందే. ఇటీవల వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదంలో అభం శుభం తెలియని చిన్నారుల నుంచి పెద్దవారి వరకు ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు రవాణాశాఖ అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నారనేదానికి వరుసగా ప్రమాదాలు జరుగుతుండడమే నిదర్శనం. తమ చిన్నారులను బాగ చదివించి తాము పడిన కష్టం పడకూడదనే ఉద్దేశంతో అప్పులు చేసి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారు. అయితే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కనీస నిబంధనలు పాటించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అందులో ముఖ్యమైనది గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులను వారి పాఠశాలలకు వినియోగించే బస్సుల్లో భద్రత ఉందా కనీస నియమ నిబంధనలున్నాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. బండిఆత్మకూరు మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల వారు కాలం చెల్లిన బస్సులు నడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో పాటు అనుభవం లేని డ్రైవర్లను తక్కువ జీతాలకు నియమించుకుంటూ లైసెన్సులు లేకుండా డ్రైవర్లుగా చలామణి చేయిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లె బస్సులకు అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే భీమా ఉందా, రవాణాశాఖ చట్టం మేరకు అన్ని అనుమతులునా న్నయా అన్నది అధికారుల విజ్ఞతికే వదిలివేయాలని తల్లిదండ్రులు ఆరోపిసు _న్నారు. పూట గడవని పేదలు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం వేలకు వేలు అప్పులు చేసి వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారు. కానీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వారి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ య్ పెంచుకోవాలని చుస్తున్నారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నడపకపోవడం వెనక అంతర్యమేమిటో సంబంధిత అధికారులే సమాధానం చెప్పాలి. బస్సుల్లో ఉన్న సీట్ల కంటే అధిక సంఖ్యలో పిల్లలను ఎక్కించుకొని ఒక్కొక్క సీటులోముగ్గురు నుండి ఐదు మంది వరకు పిల్లలను కూర్చొబెట్టుకొని పాఠశాలలకు చేరుస్తున్న తీరు చుస్తే ప్రమాదాలు అంటే ప్రైవేట్ పాఠశాలలకు భయం లేదా అని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులకు ముందుగానే వ్యాన్ ఫీజులు వేలల్లో వసూలు చేస్తు వారి పిల్లలకు వ్యాన్లలో సీట్లు లేకుండా చేయడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేకోణంలో ప్రభుత్వ మోడల్ స్కూల్లో కూడ ఒక బస్సులో దాదాపు 200 మంది విద్యారు ్థలను ఎక్కిస్తు ఊపిరితిరగకుండా ఒకరిపై ఒకరిని తోస్తు బలవంతంగా తరలించడంపై కూడ తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఇప్పటికే బస్సుల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తు ఎంతో మంది ప్రాణాలను సజీవంగా మృత్యువాత పడుతున్నా సంఘటనలు జరుగుతున్నా అధికారులు మేల్కోనరా అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టరు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున న్ ప్రైవేట్ పాఠశాలల బస్సును ప్రభుత్వ ఏపీ మోడల్ స్కూల్ బస్సులను పర్యవేక్షన చేసి నిర్లక్ష్యం చేస్తున న్ అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**: జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావాలి**
**: బైరెడ్డి శబరి,కలెక్టర్ రాజకుమారి గణియా..**




**నంద్యాల, నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి :** వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీపీలు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించు కోకపోవడంతో వందల కోట్లు వెనక్కి వెళ్ళిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయి సక్రమంగా సద్వినియోగం చేసుకొని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నంద్యాల జిల్లాను రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని ఏప శాఖలకు ఏమేమి నిధులు అవసరమో అందుకు సంబంధించిన నివేదిక తయారు చేసి తమకు పంపాలని అధికారులకు సూచించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతులు భూసార పరీక్షలు చేయించుకునే విధంగా వారికి అవగాహన కల్పించి వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఎలాంటి పంటలు వేసుకోవాలన్న అంశాలపై రైతులను ప్రోత్సహించాలన్నారు. భూసార పరీక్ష కేంద్రాలకు సంబంధించి నంద్యాలలో మాత్రమే పని చేయడం జరుగుతోందని, పనిచేయని వాటికి ప్రతిపాదనలను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అనేది ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాల నుండి రైతులకు ఆర్థిక సహాయం జరుగుతోందన్నారు. జిల్లాలో దిగుబడి ఆధారిత 10 పంటలు, వాతావరణ ఆధారిత 4 పంటలు వేయడం జరుగుతోందన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్ లో పంట భీమా పండించే పంటలకు తప్పనిసరిగా పంట భీమా కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువ శాతం కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు మరింత లబ్ది పొందే అవకాశం ఉంటుందన్నారు.

## తలసేమియా బాధిత పిల్లలకు అండగా ఉంటాం

**: సినీ నటుడు మంచు మనోజ్**



**కర్నూలు: హాస్పిటల్ నవంబర్ 20 ప్రభాతవార్త**
తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఎవరైనా ముందుకువస్తే అది మహత్తర సేవగా భావించాలని సినీ నటుడు మంచు మనోజ్ తెలిపారు. గురువారం కర్నూలు రెడ్‌క్రాస్ సొసైటీ ప్రాంగణంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 29వ తలసేమియా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోజ్ స్వయంగా రక్తదానం చేసి సేవా కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తర్వాత తలసేమియా చిన్నారులకు అవసరమైన వైద్య కిట్లను పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కర్నూలు జిల్లాలోనే నెలకు సుమారు 250 మంది తలసేమియా పిల్లలకు రక్తం అత్యవసరంగా అవసరం అవుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఆరోగ్యవంతుడూ రక్తదానాన్ని ఒక బాధ్యతగా తీసుకుంటే అనేక కుటుంబాల ప్రాణాలు కాపాడవచ్చని మనోజ్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శమని, వీటి కోసం తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, యువత రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని రక్తదాతలకు ఆయన సందేశం ఇచ్చారు.

## 20ఏళ్ల నిరంకుశ పాలన నుండి మున్సిపాలిటి కాపాడుకుందాం



**నంద్యాల, నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల మున్సిపాల్టి 20 సంవత్సరాలుగా నిరంకుశ పాలనతో మగ్గిపోయిందని దానిని ఈ సారి అందరము కలిసి కట్టుగా మున్సిపాల్టికి నిరంకుశ పాలన నుండి ముక్తి కలుగజేద్దామని మంత్రి కుమారుడు తెలుగు దేశం పార్టి కార్యదర్శి అయినయన్‌యండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. గురువారము పార్టి కార్యాలయంలో అత్మీయఅల్పాహారము కార్యక్రమము నిర్వహించారు. ఈసమావేషములో యన్‌యండి పిరోజ్ మాట్లాడుతూ మన పార్టి కార్యకర్తలందరూ గత వైసిపి ప్రభుత్వఅరచాకాలను ఎదుర్కొంటూ ప్రజలను ఏకం చేసి సమిష్టిగా కృషి చేసిన పలితముగా మాతండ్రి గారిని యంయల్‌ఏగా గెలిపించు కున్నామని అలాగే పార్టి మన సేవనలు గుర్తించి మంత్రిగా బాధ్యతలు అప్పగించిందన్నారు అదే పంథాతో రాబోవు మున్సిపాల్టి ఎన్నికల్లో కూడా సమిష్టిగా శ్రమించి 20ఏళ్ల నిరంకుశ పాలన నుండి మున్సిపాల్లికి విముక్తి గలుగ చేయాలని పిలుపు నిచ్చారు.

## వెలుగోడులో ఛోరీ..

**వెలుగోడు,నవంబరు 20,ప్రభాతవార్త:**
పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉన్న కుప్పల రమణయ్య ఇంటిలో దొంగతనం జరిగినట్లు భాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టణంలో పానీపూరి అమ్ముకొని జీవిస్తున్న కుప్పల రమణయ్య బుధవారం సాయంత్రం బండి దగ్గర వ్యాపారం చేస్తుండగా అతని భార్య కూడా ఇంటికి తాళం వేసి దుకాణం వద్దకు వచ్చిందని వ్యాపారం ముగించుకొని ఎనిమిది గంటలకు ఇంటికి వెళ్ళగా అప్పటికే గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో రూ.60వేలు నగదు, రూ. 1,35,000లు విలువ చేసే 24గ్రాముల బంగారు నెక్లెస్, ఒక సెల్ ఫోన్ మొత్తం రూ.1.98 లక్షలు విలువ గల సొత్తు ఎత్తు కెళ్ళినట్లు భాధితుడు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఝాన్సీ లక్ష్మీభాయి సేవలు మరువలేనివి

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**
**- శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఝాన్సీలక్ష్మిభాయి జయంతి వేడుకలు**



**గడివేముల, నవంబరు20, ప్రభాతవార్త;** ఝాన్సీ లక్ష్మీభాయి సేవలు మరువలేనివని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఝాన్సీ లక్ష్మీభాయి జయంతి ఉత్సవం చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, పాఠశాల ఏఓ ఎంబీఎస్ రాఘవేంద్రరావు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన ఎంపీ డాక్టర్ శబరి చేతులమీదుగా చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ శబరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఝాన్సీరాణి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి భారత స్వాతంత్ర్య సమరయోధులుగా ఒక చిహ్నంగా నిలిచిందన్నారు. ఆమె చిన్నతనం నుంచే గు ర్రపు స్వారీ, కత్తి యుద్ధం వంటి విషయాల్లో శిక్షణ పొందారన్నారు. ఆమె కోటను రక్షించడానికి ధైర్యంగా పోరాడిందన్నారు. స్త్రీలు ఏ రంగంలో చూసినా ముందుటున్నారన్నారు. శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు చాలా కనువిందుగా ఉన్నాయని విద్యార్థులను కొనియాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని చెప్పారు. అనంతరం పాఠశాల ఏఓ ఎంబీఎస్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ నేడు ఎంతో శుభదినమని, ఝాన్సీ లక్ష్మీభాయి జయంతి ఉత్సవం సందర్భంగా మా పాఠశాలకుఎంపీ డాక్టర్ శబరి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఝాన్సీ లక్ష్మీభాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాఘవేంద్రస్వామి సన్నిధిలో టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు

**- రాఘవేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి**



**మంత్రాలయం, నవంబరు20, ప్రభాతవార్త;** మంత్రాలయంలో వెలిసిన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా కర్నూలు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. వారికి ఆలయ పూజారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేసి శాలువా పూలమాలలతో సన్మానించి, ఆశీర్వదించారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ అందరూ బాగుండాలని భగవంతుని కృప ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పన్నాగ వెంకటేశప్పస్వామి, మాధవరం అమరనాథ్‌రెడ్డి, మాధవరం కృష్ణమోహన్‌రెడ్డి, కోసిగి నాడిగేరి తాయన్న, నాడిగేని మహాదేవ, మహేష్, వట్టేప్పగారి నరసింహులు, రామకృష్ణ, హనుమంతు, సుంకప్ప, యోబు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో విభాగాల వారీగా సమీక్ష



**కర్నూలు హాస్పిటల్ నవంబర్ 20 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని విభాగాల హెచ్వోడీలతో సమీక్ష సమావేశం జరిగింది. ఆసుపత్రి అదనపు డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు సమావేశాన్ని నడిపించారు. విభాగాల పనితీరు, పేషెంట్ సేవలు, ఐవీఆర్ఎస్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, ఈ-హాస్పిటల్ అమలు వంటి అంశాలపై వివరంగా సమీక్షించారు. ఎన్టీఆర్ వైద్య సేవపై సూచనలు నెలనెలా పెరుగుతున్న కేసులను దృష్టిలో ఉంచుకుని వైద్యులు లక్ష్యాలను అధిగమించేలా మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ-హాస్పిటల్ అమలుపై ఆదేశాలు ఓపి, ఐపి, డిశ్చార్జ్, ఫార్మసీ విభాగాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియను కచ్చితంగా పాటించాలని, రికార్డు తప్పనిసరిగా అమలు చేయాలని హెచ్వోడీలను ఆదేశించారు. సర్వీసులపై పర్యవేక్ష ణసమయపాలనను కఠినంగా పాటించాలని, క్యాజువల్టీకి వచ్చే పేషెంట్లకు వెంటనే సేవలు అందించాలని సూచించారు. ఎమర్జెన్సీ విభాగంలో గైర్హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సెక్యూరిటీ, శానిటేషన్, హాజరు నియమాలు ఆసుపత్రి సెక్యూరిటీని బలోపేతం చేస్తామని, అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ సిబ్బంది క్రమంగా పనిచేయాలని ఆదేశించారు. అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, , వివిధ విభాగాల హెచ్వోడీలు పాల్గొన్నారు

# ఉద్యోగాల పేరుతో యువతకు గాలం..డబ్బు వసూళ్లు..!



**నంద్యాల నవంబర్ 20ప్రభాతవార్త ప్రతినిధి :** మహానంది మండలంలో ఒక వ్యక్తి ఉద్యోగాల పేరున యువతకు గాలం వేసి.. డబ్బు వసూళ్లు చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మహానందికి చెందిన ఆ వ్యక్తి తిమ్మాపురం, మహానంది, ఎం సి ఫారం, సిరివెళ్ల మండలంలోని కోటకొండ, బండి ఆత్మకూరు మండలంలోని ఈర్నపాడు తదితర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకుల నుండి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి అందిన కాడికి డబ్బులు వసూలు చేసుకుని పరార్ అయినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. దాదాపు ఒకటిన్నర సంవత్సరం క్రితం ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. పలువురు నిరుద్యోగులు ఒకరికి తెలియకుండా ఒకరు డబ్బులు చెల్లించి మోసపోయినట్లు సమాచారం. ఉద్యోగాల కోసం యువత తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడంతో అప్పులు చేసి తమ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని ఆశలతో కేటుగానికి డబ్బులు చెల్లించి మోస పోయామని గ్రహించి బయటికి చెప్పు కోలేక, అప్పుల వాళ్ళకు అప్పులు చెల్లించలేక తీవ్ర మనోవేదన అనుభ విస్తున్నట్లు తెలు స్తుంది. ఒకరిద్దరికి మాత్రం కొంత డబ్బులు చెల్లించిన కేటుగాడు మిగతా వారికి పంగ నామాలు పెట్టి తిరుపతిలో రహస్యంగా ఒక వైద్యశాలలో పనిచే స్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో నంద్యాలలోని ఒక మెడికల్ స్టోర్ నందు పనిచేస్తూ ప్రభుత్వ వైద్యశాలలనందు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభ పెట్టి డబ్బులు వసూలు చేసుకుని పరారై తిరుపతిలో మకాం పెట్టినట్లు తెలుస్తుంది. దీనిని గుర్తించి మోసపోయిన యువత మహానంది మండలంలోని ఆ కేటుగాడు పెళ్లి చేసుకున్న గ్రామంలో కూడా అతగాడి కోసం అన్వేషణ చేసిన ఆశించిన ఫలితం వారికి దక్కలేదని తెలిసింది. ఆ కేటుగాడి సోదరుడిని కూడా పలుమార్లు కలిసినా స్పందన లేదని నిరుద్యోగ యువకులు ఆరోపిస్తున్నట్టు తెలుస్తుంది. కొందరు ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఒకరిద్దరికి ఒత్తిడి చేయడంతో బాండ్లు మరియు చెక్కులు రాసి ఇచ్చినట్లు సమాచారం. చెక్కులు తీసుకొని బ్యాంకు వద్దకు వెళ్లగా ఖాతాలో నగదు నిల్వలు లేవని బ్యాంకు అధికారులు స్పష్టం చేసినట్టు సమాచారం. ఆ కేటుగాడి వలలో ఎంతమంది నిరుద్యోగ యువకులు మోసపోయారు అనేది బహిర్గతం కావలసి ఉంది.

## సి.ఎం.రిలీవ్ ఫండ్ చెక్కులు పంపిణి



**పత్తికొండ,నవంబరు 20,ప్రభాతవార్త:**
పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.7 లక్షల సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సిఎం సహాయ నిధి నుండి వచ్చిన సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య ఉండాలని ఆయన తెలిపారు. లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే కేఈ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి కూటమి ప్రభుత్వం ప్రకటన..



**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 20 ప్రభాతవార్త**
రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాయి బ్రాహ్మణ వృత్తి ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రకటన విడుదల చేయటాన్ని నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ స్వాగతించారు దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.. నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర నాయి బ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచాలి



**గోనెగండ్ల,నవంబరు,20,ప్రభాతవార్త :**
జాతీయ స్థాయి బేస్‌బాల్ క్రీడాలో ప్రతిభ కనపరచి స్వంత గ్రామానికి కన్నతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి కోరారు. గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ మీడియట్ చదువుతున్న రాజేశ్వరి,సుమలతలు జాతీయ స్థాయి అండ్ 19 బేస్‌బాల్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈనెల 15 నుంచి 17వరకు రైల్వేకోడూరు నందు జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19బేస్‌బాల్ పోటీలో ప్రతిభ కనపరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి గురువారం గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాలను చేరుకొని జాతీయ స్థాయికి ఎంపికయిన రాజేశ్వరి,సుమలతను పూలమాల,శాలువతో సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచాలని ఆశించారు. అనంతరం శక్తిటీం గురించి పాఠశాల బాలికలకు వివరించారు. ప్రస్తుతం బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామాంజినేయులు, కేజీబీవీ ఎస్‌వో విద్యావతి,కళ్యాణి పాల్గొన్నారు.

## ఉచిత బస్సు సర్వీస్‌తో బస్సు కిట..కిట

**- సీట్లు 48 ఎక్కేది 80 మంది**

**ఆలూరు,నవంబరు 20,ప్రభాతవార్త:**
పట్టణంలోని ప్రతి రోజు ఆదోని వయా ఆలూరు టు గుంతకల్ కు వెళ్ళే ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నాయి. ఉచిత బస్సు వలన ప్రయాణికులు అధికంగా ప్రయాణిస్తుండడంతో విద్యార్థులు, వృద్ధులు బస్సు ఎక్కేందుకు పెద్ద యుద్ధమే చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో నిత్యం బస్సులలో గొడవలు జరుగుతున్నాయి. అసలే కాలం తీరిన బస్సులు సీట్లు 48 ఉంటే 80 మంది ఎక్కంతో అవి గమ్యస్థానాలు చేరుతోయో లేదోననే ఆలోచిస్తూ బస్సులలో ప్రయాణం చేస్తూన్నారు. విద్యార్థి బస్సుల పరిస్థితిపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి బస్సుల మరమ్మత్తులు చేపట్టాలని వారు కోరారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని లేక ఏదైన జరిగితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు.

